క్లుప్తంగా

విశాఖ చేరుకున్న కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి


విమానాశ్రయం నుంచి బయటకు వస్తున్న కేంద్ర సహాయ మంత్రి అర్జున్‌రామ్

గోపాలపట్నం: కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్‌రామ్ మేఘూవాల్ ఢిల్లీ నుంచి శనివాం సాయంత్రం విశాఖ చేరుకున్నారు. ఆయనకు బీజేపీ నాయకులు, అధికారులు స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన నగరంలోకి వెళ్లారు.

తక్కువ ఫీజుతో ఐఐటీ,నీట్ శిక్షణ తరగతులు


సమావేశంలో పాల్గొన్న వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, డాక్టర్ జి.పి.ఆర్.కృష్ణ

మల్కాపురం: ప్రతి నిరుపేద విద్యార్థికి తక్కువ ఫీజుతో ఐఐటీ,నీట్ వంటి వాటిలో శిక్షణ ఇవ్వనున్నట్టు పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ పాఠశాల ప్రిన్సిపాల్స్ వివరించారు. బడ్జెట్ స్కూల్స్ ఆధ్వర్యంలో స్థానిక ఫంక్షన్ హాల్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. పేద,మధ్య తరగతి విద్యార్థులకు తక్కువ ఫీజులతో ఐఐటీ,నీట్‌లో కోచింగ్ ఇచ్చే కార్యక్రమంలో భాగంగా ఎయిమ్స్ అకాడమీ ప్రారంభించారు. ఇండియన్ నేవీ పరాక్రమ్ డాక్టర్ జి.పి.ఆర్.కృష్ణ,ఎయిమ్స్ అకాడమీ ఫౌండర్ ఎ.వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు.ఎస్.వి.కే పరశురాం మాట్లాడుతూ పిల్లలకు కుటుంబ సంబంధాలు,నైతిక విలువ,పెద్దలను గౌరవించడం వంటివి నేర్పించడం తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో గిరిప్రసాద్, డి.వేణుగోపాల్,వరప్రసాద్,త్రినాథరావు,లక్ష్మణరావు,వెంకటరావు,రంగనాథ్ ,సత్యనారాయణ పాల్గొన్నారు.

సామాజిక భవనం ప్రారంభం


భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు శ్రీరామ్ నగర్‌లో రజక సామాజిక వర్గం కోసం సుమారు రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సామాజిక భవనాన్ని శనివారం ఎమ్మెల్యే పి.గణబాబు,వార్డు కార్పొరేటర్ గులిగిండల లావణ్య ప్రారంభించారు.దీన్ని సద్వినియోగం పరుచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్పొరేటర్ లావణ్య మాట్లాడుతూ వార్డు పరిధిలో సుమారు 8 సామాజిక భవనాలను నిర్మించామన్నారు. కోరాడ శ్రీను పాల్గొన్నారు.

ప్రారంభమైన ఆటల పోటీలు


డైరెక్టర్ రాకేష్‌ప్రసాద్‌కు పుష్ప గుచ్ఛం అందిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

సింధియా: హిందూస్థాన్ షిప్‌యార్డ్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గుర్తింపు యూనియన్(ఐఎన్‌టీయూసీ) ఆధ్వర్యంలో ఆటల పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జీవీఎంసీ 40వ వార్డు షిప్‌యార్డ్ కాలనీలోని జీవీ నిలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న ఆటల పోటీలను షిప్‌యార్డ్ డైరెక్టర్ కమోడోర్ రాకేష్‌ప్రసాద్, హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ రాజేంద్ర రాజగోపాల్, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సదాశివ, జీడీఎం సునీల్‌కుమార్, గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్మూర్తి, హిందూస్థాన్ షిప్‌యార్డ్ వెల్ఫేర్ స్పోర్ట్స్ సొసైటీ సెక్రటరీ సునీల్ పోటీలను ప్రారంభించారు. విజేతలకు జనవరి 2వ తేదీన లలితకళా మందిరంలో బహుమతులు అందజేయనున్నారు.

ఆదర్శపాలకుడు వైఎస్ జగన్


90వ వార్డులో కేక్ కట్‌చేస్తున్న నాయకులు

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పేదలకు చీరలు, రోగులు, వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. భారీగా కేకలు కట్ చేసి ప్రజానేతపై అభిమానాన్ని చాటుకున్నారు. సంక్షేమ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన గొప్పనాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నాయకులు కొనియాడారు.

- డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్
- ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు


59 వార్డు లేబర్ జంక్షన్ వద్ద కేక్ కట్ చేస్తున్న పార్టీ వార్డు అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ, ముఖ్య నాయకులు


రఫ్ గేటు వద్ద కేక్ కట్ చేస్తున్న ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, కార్పొరేటర్లు పి.వి.సురేష్,గుండపు నాగేశ్వరరావు


58 వార్డు పిలకవానిపాలెంలో కేకు తినిపిస్తున్న కార్పొరేటర్ లావణ్య


చీరలు పంపిణీ చేస్తున్న 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ


దుర్గానగర్‌లో కేక్ కట్ చేస్తున్న కర్రి రామారెడ్డి


తుమ్మడపాలెంలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ ముర్రు వాణి


రామ్మూర్తి పంతులపేటలో కేక్ కట్ చేస్తున్న వార్డు అధ్యక్షుడు ఆడారి శ్రీను

విశాఖ విద్య: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమైన ప్రజల గొంతుక కావడానికి అంతా పోరాటాలకు సిద్ధం కావాలని నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ అన్నారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం 52వ వార్డు శాంతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు చేరవేసి జనరంజక పాలన సాగించిన ముఖ్యమంత్రిగా రాష్ట్ర చరిత్రలో వైఎస్ జగన్ స్థానం సంపాదించుకున్నారన్నారు. విద్య, వైద్యం రాష్ట్రంలో అందరికీ అందివ్వాలని సుపరిపాలన అందించిన నాయకుడు జగన్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు యువజన నాయకుడు జియ్యాని విజయ్, గొంతిన రామకృష్ణ, చందనాల రాజు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 90వ వార్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వార్డు అధ్యక్షుడు చుక్కా ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి యల్లపు వెంకటేశ్వరరావు, నాయకులు జశ్వంత్ యాదవ్,పురేడ్డి పైడిరెడ్డి,నూకరెడ్డి,చుక్క అప్పల రెడ్డి, రాజు, పవన్ కుమార్, అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

56, 57 వార్డుల్లో..

కంచరపాలెం: జీవీఎంసీ 56వ వార్డు దుర్గానగర్ పల్లివీధిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పితాన గురునాథ్ ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన విభాగ మాజీ అధ్యక్షుడు కర్రి రామారెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. వృద్ధులు, మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రతాప్, రమేష్, విద్యాసాగర్, ధూళి నాగభూషణ్, , నానాజీ, దుర్గారావు, అప్పలరాజు, భాస్కర్‌రెడ్డి, పితాన మణి పాల్గొన్నారు.

- కంచరపాలెం రామూర్తిపంతులుపేట వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వార్డు ఆడారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు.
- జీవీఎంసీ 57వ వార్డు ఐటీఐ జంక్షన్ తుమ్మడపాలెంలో వార్డు కార్పొరేటర్ ముర్రువాణి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడ వాడలా జగన్ జన్మదిన వేడుకలు

మల్కాపురం: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పారిశ్రామిక ప్రాంతంలో శనివారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌పీసీఎల్ రఫ్ గేటు వద్ద వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో 40,60వ వార్డుల కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు,పి.వి.సురేష్‌పాల్గొని కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు.

- 58వ వార్డు పిలకవానిపాలెంలో కార్పొరేటర్ గులిగిండల లావణ్య తొలుత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ,చుక్క వరలక్ష్మి,సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- 59వ వార్డు లేబర్ జంక్షన్ వద్ద వార్డు పార్టీ అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ కేక్ కట్ చేశారు. అనంతరం ఎఫ్ఆర్‌యూ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంపత్‌కుమార్,ఎం.పెంటారావు తదితరులు పాల్గొన్నారు.
- 61వ వార్డు మల్కాపురంలో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ కేక్ కట్ చేశారు.అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు పిలక రామ్మోహన్‌రెడ్డి (రాము),జీవీఎస్ఎన్ రాజు (కేబుల్ రాజు),పీలా అనంత్‌కుమార్,మంగ తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నం: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు దొడ్డి కిరణ్ కేక్ కట్ శారు. కార్యక్రమంలో సాయిరామ్, అప్పారావు, దేవుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

40, 62, 63 వార్డుల పరిధిలో...

గోపాలపట్నం: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు దొడ్డి కిరణ్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సాయిరామ్, అప్పారావు, దేవుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

సింధియా: జీవీఎంసీ 40వ వార్డు షిప్‌యార్డ్‌కాలనీలో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయంలో రామాలయంలో ప్రత్యేక పూజలు చేయించి, ఈఎస్ఐ ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. సాయంత్రం కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి అనంతరం 200 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గంటా వర్మ, గణేష్‌మిశ్రా, వరపల మహేష్, గుండపు అశోక్, పెంట్ల బాలకృష్ణ, జయప్రకాష్, కిషోర్, నూకరాజు, గిరి, గణేష్, నూక అప్పారావు, శివ, మోహన్ బైరాగి, సురేష్, హరి, శివ, శాంతి పాల్గొన్నారు.

- జీవీఎంసీ 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో దుర్గానగర్, ఎస్సార్ కాలనీ, త్రినాథపురం తదితర ప్రాంతాల్లో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి లక్ష్మణరావు కేక్ కట్ చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు భీశెట్టి గణేష్, నాయకులు ప్రభాకరరావు, సత్యనారాయణ, పరశురామ్, రఘు, అనంతలక్ష్మి, జీవన్, రామకృష్ణ, సూర్యనారాయణ, జి.లక్ష్మణరావు, జి.కామేశ్వరరావు, ఆర్.కుమార్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.
- జీవీఎంసీ 63వ వార్డు చింతల్లోవలో వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు సోమాదుల సురేష్, వార్డు ఇన్‌చార్జి పిలక రామ్మోహనరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్‌టీయూసీ ఇన్‌చార్జి కలిదిండి బద్రీనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ పేదలకు పండ్లు, బిస్కెట్లు పంచిపెట్టారు.


కేక్ కత్తిరిస్తున్న 89వ వార్డు సీనియర్ నాయకుడు దొడ్డికిరణ్


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు


కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు


కేక్ కట్ చేస్తున్న బద్రీనాథ్, 63వ వార్డు నాయకులు

అంబరాన్ని తాకిన క్రిస్మస్ సంబరాలు


నృత్య ప్రదర్శనలో విద్యార్థినులు


ఏసు జననాన్ని వివరిస్తూ విద్యార్థుల ప్రదర్శన


సంప్రదాయ నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మల్కాపురం: మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో శనివారం క్రిస్మస్ వేడుకులను అట్టహాసంగా నిర్వహించారు. సెయింట్ జోసెఫ్ చర్చి ఫాదర్ ప్రదీప్ అతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు.ప్రపంచంలోని ప్రజలందరికీ సంతోషాన్ని, ఆనందాన్ని పంచేదే క్రిస్మస్ అని ఆయన అన్నారు.ఏసుక్రీస్తు జననం మానవాళికి ఓ సందేశం అని పేర్కొన్నారు. కళాశాల ఇంటర్,డిగ్రీ విద్యార్థినులు వివిధ సాంస్కృతిక, నృత్య ప్రదర్శనల చేసి ఆహుతులను ఆకట్టుకున్నారు. వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమకుమారి, సెయింట్ ఆన్స్ ఆస్పత్రి పరిపాలనాధికారి బిన్సీ,సెయింట్ ఆన్స్ నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ జైస్ మేరీ, నవజ్యోతి మహిళా సంఘం డైరెక్టర్ సంగీత, మల్కాపురం సీఐ విద్యాసాగర్ పాల్గొన్నారు.

వణికిస్తున్న వాన


హెచ్‌పీసీఎల్ గేటు ఎదురుగా నిలిచిన వర్షపు నీరు

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి జనం విలవిల్లాడుతున్నారు. అప్పటికే చిన్న జల్లులు, ఆ మరు క్షణం వాన ఇలా తెరిపి ఇవ్వకుండా వర్షం పడుతుండడంతో జనం ఇంటి నుంచి బయటకు రాలేక అవస్థలు పడ్డారు. చలికి వణికిపోయారు. నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి పారిశ్రామిక ప్రాంతంలో పలు సేవా మార్గాలు జలమయమయ్యాయి.

డిజిటలైజేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

విశాఖ విద్య: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా అందించే సేవల్లో పారదర్శకతకు పెద్దపీట వేసేలా డిజిటలైజేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బ్యాంకు సీఈవో డీవీఎస్.వర్మ అన్నారు.బ్యాంకులు, సహకార సంఘాల సేవలన్నీ కంప్యూటరీకరణ చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి విశాఖ జిల్లాలోని అధికారులు, పీఏసీఎస్ సెక్రటరీలు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. విశాఖలోని మద్రిపాలెంలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో రెండు రోజులు పాటు ఏర్పాటు చేసిన శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా సీఈవో వర్మ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంకు నియయ నిబంధనలకు అనుగుణంగా డీసీసీబీ సేవలన్నీ ఇక నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకొచ్చేలా యుద్ధప్రాతిపదికన అంతా సిద్ధం చేయాలన్నారు. చిన్న, సన్నకారు రైతులకు మేలు చేకూర్చాలనే లక్ష్యంతో సేవలు మరింత పారదర్శకంగా అందించాలన్నారు. శిక్షణ సంస్థ నుంచి హాజరైన నాగరాజు రికార్డుల కంప్యూటరీకరణలో తలెత్తే సాంకేతిక సమస్యలను ఎలా పరిష్కరించాలనేది వివరించారు. కార్యక్రమంలో డీసీసీబీ జీఎంలు అన్నపూర్ణ, శ్రీనివాస్, డీజీఎంలు అశోక్ కుమార్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పగిలి తాగునీటికి అవస్థలు


పగిలిన పైపులైన్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు ఇండస్ట్రియల్ కాలనీ వద్ద గల భూగర్భ పైపులైన్ దెబ్బతినడంతో పారిశ్రామిక ప్రాంత ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడ్డారు. అధికారుల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇదీ పరిస్థితి

ఇండస్ట్రియల్ కాలనీ వద్ద గురువారం భూగర్భ పైప్‌లైన్ దెబ్బతిని తాగునీరు వృథాగా పోయింది. దీంతో కాలనీ వాసులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం మరమ్మతలు చేపట్టారు. అయితే వర్షం అధికంగా కురవడంతో పగిలిన పైపులైన్‌కు పక్కనే కాలువ ఉండటంతో కాలువలో నీరు ఇక్కడ తవ్విన గోతిలో నిలిచింది. దీంతో పనులు శనివారం పూర్తి చేశారు. అయితే మంచినీటి సరఫరా నిలిపివేస్తునట్టు ముందుగా ప్రకటించకపోవడంతో ఇబ్బందులు పడ్డామని ప్రజలు వాపోయారు.

తెలియని వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వొద్దు

డీసీపీ–2 మేరీ ప్రశాంతి


గంజాయి బస్తాలను చూపుతున్న డీసీపీ-2 మేరీ ప్రశాంతి, సీఐ విద్యాసాగర్

మల్కాపురం: గుర్తు తెలియని వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వ వద్దని డీసీపీ-2 మేరీ ప్రశాంతి అన్నారు. ఈ నెల 19న 60వ వార్డు గుల్లలపాలెం వద్ద ఓ పాత ఇంట్లో సుమారు 90 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. దానికి సంబంధించిన వివరాలను శనివారం డీసీపీ మేరీ ప్రశాంతి వెల్లడించారు. గుల్లలపాలెం వుడాకాలనీఎంఐజీ కాలనీలో ఓ ఇంటి యజమాని అద్దెకు ఆశపడి గుర్తుతెలియని వ్యక్తులకు మధ్యవర్తుల సాయంతో ఇంటిని అద్దెకు ఇచ్చారన్నారు. ఆ ఇంట్లో దిగిన గుర్తు తెలియని వ్యక్తులు గ్లాజుల వ్యాపారం కోసం ఇల్లు తీసుకుంటున్నట్టు యజమానిని నమ్మబలికారని అధికారులు వివరించారు. కానీ గంజాయి ఆ ఇంట్లో నిల్వ ఉంచారని తెలిపారు.దీనిపై పోలీసులకు సమాచారం అందడంతో దాడి చేయగా గదిలోని బెడ్ రూమ్‌లో మూడు తెలుపు రంగు గోనె సంచులు కనిపించాయని, తెరిచి చూడగా అందులో 45 బ్రౌన్ కలర్ పాలిథిన్ సంచుల్లో గంజాయి వాసన ఉన్న ఆకులను గుర్తించడం జరిగిందన్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఇంటిని అద్దెకు ఇవ్వడం వల్ల ఇలాంటి పరిస్థితులు తలెత్తుతాయన్నారు. ఇళ్ల పరిసరాల్లో ఎవరైనా గంజాయి కలిగి ఉన్నట్టు సమాచారం ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.గుర్తు తెలియని వ్యక్తులతో స్నేహంగా మెలగ వద్దని సూచించారు.మల్కాపురం సీఐ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు పెందుర్తి టీటీడీసీలో జాబ్‌మేళా

మురళీనగర్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పెందుర్తి టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లానైపుణ్యాభివృద్ధి అధికారి టి.చాముండేశ్వరరావు తెలిపారు. వరుణ్ మోటార్స్, బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్, వరుణ్ బజాజ్ కంపెనీలు మేళా పాల్గొంటున్నాయి. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఏదైనా డిగ్రీ, డిప్లమో, బి.టెక్ పూర్తిచేసిన వారు హాజరుకావచ్చు.

ఆర్మీ జవాన్‌కు ఘన నివాళి


ఈశ్వర్ సింగ్ (ఫైల్)


ఆర్మీ జవాన్ ఈశ్వర్ సింగ్ మృత దేహం వద్ద నివాళులర్పిస్తున్న నేవీ అధికారులు

గోపాలపట్నం: విశాఖ విమానాశ్రయం కార్గో టెర్మినల్ వద్ద ఒడిశాకు చెందిన ఆర్మీ జవాన్ ఎల్‌డీ ఈశ్వర్ సింగ్ భౌతిక కాయానికి త్రివిధ దళాల సిబ్బంది శనివారం నివాళులర్పించారు. విధి నిర్వహణలో అమరుడైన ఈశ్వర్ సింగ్ మృతదేహం శనివారం విశాఖ విమానాశ్రయానికి చేరుకుంది. కార్గో టెర్మిల్ వద్ద త్రివిధ దళాల సిబ్బంది, పోలీసులు మిలటరీ సాంప్రదాయాలతో నివాళులర్పించారు. అనంతరం ఈశ్వర్ సింగ్ మృతదేహాన్ని స్వగ్రామం కోరాపుట్‌జిల్లా బోడగుడ గ్రామానికి రోడ్డు మార్గాన తరలించారు.